శ్రీ మద్భాగవత సారము

Sl.NO 388

శుభమస్తు.

శ్రీరామచంద్రాయ మంగళం.

శ్రీమద్భాగవతసా[illegible]



ఇది.

శ్రీమద్భాగవత ద్వాదశస్కంధములనుండి శ్రీసత్యసంధతీర్థ గురువరుల సంగ్రహిత మగు 82 శ్లోకములున్ను శ్రీశ్రీవాత్సాంక కృష్ణమూర్తి ఆచార్యులవారిచే వ్రాయబడిన చాతుర్శ్రీ భాగవత శ్లోకములు 24 న్ను ద్వితీయ స్కంధాంతర్గత చతుశ్శ్లోకిభాగవతమున్ను కలిగి

గోదావరిజిల్లా రామచంద్రపుర వాస్తవ్యుడగు ఎంమూర్తి శ్రీనివాసరావుచే ఆంధ్రీకరింపబడి ప్రకటింపబడియె.

మొదటికూర్పు 500 ప్రతులు.


Printed by the Proprietor K. V. Kristna Rao

at the Vidya vinodini Press

Ramachandrapuram.

1922

వెల రు 0-4-0



విజ్ఞప్తి

1902 వ సం॥రమున నేను కైకలూరులో సబురిజిస్ట్రారుగా నున్నపుడు నా స్నేహితులును సాల్టుసబుయిన్స్పెక్టరును కీర్తిశేషులును అయిన మ-రా-రా భావరాజు బాపిరాజుగారు ప్రస్తావవశంబున ఆపదుద్ధారకరామచంద్రస్తోత్ర మాహాత్మ్యము నుగ్గడించుచు వారియొద్ద నుండు చిన్న అచ్చుపొత్తమును (మహంకాళి సుబ్బారాయుడు గారి చే ప్రచురింప బడిన దానిని) నాకొసగి నన్నాస్తోత్రమును సదాపారాయణము చేయుమని బోధించిరి. అట్లు చేయు చుండగా ఆచిన్నపొత్తము 1905వ సం॥రమున నత్తెవపల్లిలో కానరాదయ్యె. తిరిగి అటువంటి ప్రతి దొరకమి వ్రాసుకొంటిని.

2. ఇట్లుండ 1912సం॥రమున బ్రహ్మశ్రీ వావిలికొలను సుబ్బారాయని ఆంధ్ర రామాయణగ్రంధరాజమును జూచుట కలిగెను. అందుపీఠికలో యీ స్తోత్రము బొందుపరుపఁబడియుండె. దానియందె గాయత్రీరామాయణశ్లోకములు వాని తెనుగుపద్యములు నుగూడ యుండెను వానిని చూచినప్పుడీ ఆపదుద్ధారక రామచంద్రస్తోత్రమునుగూడ తెనుగించిన బాగుండెనని స్ఫురించెను ఆయుద్దేశమును నేను రామచంద్రపురములో నున్నప్పుడు మామిత్రులు మున్సబు శ్రీ ఏలనుత్తి శ్రీనివాసరావుగారికి దెల్పనాయన యీ శ్లోకములకునగ్గమైన తెనుగుపద్యములు వ్రాయుట యేగాక స్వకపోలకల్పనగా నదేమూలమంత్రము వచ్చునట్లు వేరుపద్యములను విశేషించి దశావతారములను రామకధయును సంక్షేపముగా వచ్చునట్లు వ్రాసి (రామనుతిసప్తదశమను) కొన్ని సంస్కృతశ్లోకములును వ్రాసి నారక హనుమదష్టకమును జేర్చి గ్రంథావళి అనుశీర్షికతో 1913 సం॥రమున వెలువడించిరి.

3. ఇట్లుండ 1918సం॥రములో పిఠాపురము నేను కార్యాంతరమున బోయినప్పుడు మా బంధువులును కీర్తిశేషులును అగు మ॥రా॥శ్రీ వేదుమూడి రామయ్య పంతులుగారి తావున శ్రీనృసింహసంధత్తగును రాజసంగ్రహీత శ్రీమద్భాగవత ద్వాదశస్కంధశ ద్వాత్రింశచ్ఛ్లోకములను నాకిచ్చి డిప్యూటీ తహశ్శీలుదారు గారును గురుపరం పరావృత్తాంత పిష్టపుటాదినామాది గ్రంథకర్తలును మధ్యమతశ్లోకములను సంస్కృత పాండిత్యాభిమానులును మ॥రా॥శ్రీ హరిండి రామారావు పంతులువారిచే వ్రాయిం

చూపిన ప్రతిపదార్థముతో చదువుకొనుచుండిన ప్రతిని జూచి దానిని నేను వ్రాసుకొని యుంటిని.

4. ఈబళ్లారిగ్రామమునకు నేనుద్యోగవశాత్తు వచ్చి యుండ నిచ్చట మంత్రాలయ సంస్థానాధీశపండితులును బ్రహ్మాండ విష్ణుపాదాచార్యాత్మజులును అగు కృష్ణమూర్తి ఆచార్యులవారి సందర్శనలాభమబ్బెను ఆమహనీయులు గాయత్రీరామాయణసాంకేతికమున నే గాయత్రీభాగవతశ్లోకములనెత్తి తిమనిచదివిరి వానిని నేను వ్రాసుకొనియుంటిని ఆరే భాగవతమూలమంత్రమును ముందుచదివి భాగవతపారాయణ మారంభించవలెనని నుడివిరి వానినిగూడ వ్రాసుకొంటిని గాయత్రీభాగవత శ్లోకములు సేకరించినతోడనే బ్రll శ్రీ వావిలికొలను సుబ్బారాయుని రామాయణపీఠికలోనున్న గాయత్రీరామాయణ శ్లోకార్థపద్యములబోలి వీనికినిగూడ పద్యములున్న బాగుండునని స్ఫురించి మామిత్రులగు శ్రీనివాసరాయునకు నా యుద్దేశమును దెలిపితిని శ్రీ ఆచార్యులవారి యాజ్ఞానుసారము మొలుదొల్త భాగవత మూలమంత్రము తరువాత చతుశ్శ్లోకీభాగవతము అటుపిమ్మట శ్రీ సత్యసంధ తీర్థులచే సంగ్రహించబడిన 32 శ్లోకములు తెలుగు ప్రతిపదార్థముతో గూడ వ్రాయించబడియె మామిత్రులు శ్రీనివాసరావుగారు శ్రీమద్రామాయణ కపినిని సంవత్సరము క్రిందనే వ్రాసిరిగాని కారణాంతరముల చేత అచ్చొత్తించు భాగ్యము నేటివఱకబ్బలేదు ఈశ్వరానుగ్రహమువలన భాగవతసారము అనుపేర నీభాగము ముద్రింపబడి ప్రచురించ గలుగుటకు సంతసించుచున్నాము.

5. వీనివెనువెంటనే మామిత్రులు రామచంద్రప్రభో స్తోత్రము, జననీస్తవమును రచియించిరి అవిగూడ కొలది కాలములో ప్రచురింపబడును శ్రోతప్రియులు చూచినవారందరు త్వరలో ప్రచురింపబడవలెనని కుతూహలపడుచున్నారు.

6. ఈచిన్నపుస్తకములు ప్రకటించుట పాండిత్యప్రకర్షమునకు గాదు. భక్తిపురస్సరముగ సేవయే ప్రాధాన్యము కాని వేరొండుకాదు. భాగవతమహాగ్రంథపఠనావిశేషమాహాత్మ్యము సంగ్రహితల యుంపిలి భక్తివిశ్వాసము పరస్పర శ్రేయోభిలాషయే కారణము ఆక్షేపకులు గ్రహించి మన్నింతురు గాక పైనవివరించిన మహనీయులందరికిని కృతజ్ఞతాపూర్వక వందనములు.

బళ్ళారి 17–8–22. ఇట్లు విన్నవించువిధేయుడు

పొద్దుటూరి నరసింగరావు బి.ఎ. డిస్ట్రిక్టురిజిస్ట్రారు

బళ్ళారిజిల్లా హారవనహళ్ళి హైస్కూలు పండితులగు
బ్రహ్మశ్రీ॥ పాలపూడి నరసింహశాస్త్రిగారు
దయతో నొసంగినయభిప్రాయము

శ్లో॥ శ్రీమద్భాగవతాఖ్యః। కల్పతరుశ్శ్రూయతేహివసుధాయాం
యత్సంస్మృతిసంతాపేనితాంతముపశాంతిసంతతిందిశతి॥

శ్లో॥ తత్పుణ్యంపాగ్యవజంతత్సేవాహి కవిత్వగాంభీర్యాత్
భాగవతసారరచనా కౌశల్యం యస్మృదూక్తిశతైః॥

ఉ॥ అడుగవచ్చుమాటలనగద్దలదాటెదమంచు శాస్త్రముల్
చూడగవచ్చు వేసటయునుంతయు లేకను పాటపద్దెముల్
పాడగవచ్చు గానిమఱి భాగవతంపుచవిందరింపనే
వాడునమరుడే భువిని. నిదెపుణ్యమగణ్యగుణ్యముల్॥

గీ॥ రామునత్కృపచే గ్రంథరచనగడగు
పుణ్యభాగినేనులబోలముధయమె।
అమృతనత్వనరండం బుపందుకొనిన
మనుజునకుబెల్లు దాహంపుమాటయేల॥

శ్రీభాగవత మహాజనులారా!

శ్రీమద్భాగవతంబన శ్రీశుకముఖ చ్యుతమగు నిగమ కల్పతరు సత్ఫలం
బు. తద్రసాస్వాదంబు అమృత పానంబున కసంఖ్యేయగుణంబు
లధికంబనుట అతిశయోక్తి కాదు. అట్టి శ్రీమద్భాగవతంబున ఖిలం
బు నాకలించుట కలిదూషిత మానసు లకు సుకరంబు కాదు. ఇంత
యేల? "భగవద్భక్తి శూన్యుల కిందు బ్రవేశమేలేదు" అని యాగ్రం
థమే చెప్పుచున్నది. కావున నీగ్రంథసారము సంగ్రహించిన మహా
త్ముల శిష్యదయాసౌత్వము వర్ణనీయము. ఇట్టి సద్గ్రంథ తాత్పర్యమి
తర భాషలలో బ్రకటితమై యున్నను "స్వస్థాన వేష భాషాభి మతా
స్సంతోరస పరిలుబ్ధయః,, అని నన్నయాచార్యుడు సెలవిచ్చినట్టు
లస్మద్దేశీయు లెల్లరు (ఎవరో కొందరుకాక) దేశభాషలందు దెలుగుతె

న్నఆని మన్ననగన్నయాం గ్రంథంబునంజదువు కొనినయానంద లాభంబు నుంబోలదు. ఇట్లు మృదుమధుర శైలి నొప్పు నాంధ్రింబునను వదించి నట్టియు, బోధ్రిత్స హించు నట్టియు శ్రీనివాస శ్రీనరసింహుల శ్రీనివాసుండును శ్రీనరసింహుడునగు నాశ్రీకాంతుడు భక్తిజ్ఞాన వైరాగ్యములను నఖిలసుఖంబులనిచ్చి కాపాడుంగాక ఇంకనీభాగవత సారంబు నాంధ్రానువాదంబు చక్కని శైలి నొప్పుచున్నది.

ఈ నామిత్రులగు శ్రీనివాసరావు పంతులు క్షణదావళి, మొదలగు గ్రంథములను ప్రకటించి యున్నారు. ఇంకను మఱి కొన్ని యప్రకటిత గ్రంథములు కలవు వానినిం గూడ వెంటనే ప్రకటింప వీలుకలిగినచో మాధ్వలోకమునకెల్ల మధ్వలోకమునకేల ఆంధ్రలోకమునకే గొప్పలాభము కలుగునని తలచెద.

28—8—22.	}	ఇట్లు సద్విధేయుడు.
రామచంద్రపురం.	}	శ్రీపాద పాపయ్యశాస్త్రి.

(ఇష్టదేవతా ప్రార్థనాదికము.)

శా॥ శ్రీరామాన్వితుఁ బూని దేవహనుమత్సేవ ప్రియంబందియా
క్షీరగ్రామణి పేరదావ్వసరసటుల్ క్షీమాప్తి తాంఘ్రిద్వయీ ।
నీ రేజుండయి వ్యాఘ్రరూపధరుఁడై నేడా బసర్యాశ్రీమా ।
గారుంతామసి మధ్వ సేవితు శ్రీకాంతు స్మరింగొల్చెదన్ ।

ఆ॥ సతతమాదుతిస్తుతి పురశ్చరణపూతు ।
సనద్భృశదవాకరోపాస్తి సలఘుయశుని ।
గరసు హోమశకర్మార్థ కారియైన ।
మత్పితరు నృసింహాచార్యు మదినిగొలుతు ॥

ఆ॥ అనవరత తపశ్శాలు లైనట్టివేము ।
గంటివారింట జన్మించినాంటులేని ।
యధ్యయన పరుగిలు సాచ్చి యర్థగన్న ।
రామబాయంబను మదంబ బ్రస్తుతింతు ॥

ఎ॥ ।శ్రీ॥



శ్రీమద్వ్యాయణ హనుమ భిక్షు మధ్యాంతర్గత,

శ్రీరామచంద్రో విజయతాం

శ్రీమద్భాగవతసారము.

భాగవతమూలమంత్రము.

శ్లో॥ నమస్తే భగవన్ వ్యాస సర్వశాస్త్ర విశారద ।
ఏతత్కథా ప్రసాదేన మదజ్ఞానం వినాశయ॥

శ్లో॥ నమస్తే భగవన్ వ్యాస సర్వశాస్త్రవిశారద । బ్రహ్మవిష్ణుమహే
శానాం మూర్తిత్రయ నమోస్తుతే॥

గీ॥ వ్యాసభగవానుడు బ్రహ్మవిష్ణు
శంకరాత్మైక మూర్తి! మా సర్వశాస్త్ర
చయవిశారద! నాపై ప్రసన్నుడగుచుం
బాపుమజ్ఞానము భగవన్నమోస్తు॥

శ్లో॥ శ్రీమద్భాగవతాఖ్యోయం ప్రత్యక్షంకృష్ణ ఏవహి
స్వీకృతాసిమహాప్రాప్ష!ముక్త్యర్థం భవసాగరే

గీ॥ భాగవతమనో మహాప్రాజ్ఞకృష్ణ
నీవు ప్రత్యక్షమనువుగా గాదె పుడమిం
గలిగి వెలసెను భవమను జలధిలోన
మునిగియున్నట్టి జనముల ముక్తి కొరకు॥

శ్లో॥ సంసారసాగరేమగ్నం దీనంమాంకరుణానిధే ।
కర్మమోహగృహీతాంగం మాముద్ధర భవార్ణవాత్॥

గీ॥ కర్మమోహైక మయమగు కాయముఁగొని
పారమేలేని సంసార వారిరాశి
దిరుగుడీనుఁడ నాగాధఁ దెలిపివేగ
నుద్ధరింపవె కరుణాపయోధి నన్ను।

ఇతి శ్రీభాగవత మూలమంత్రం సమాప్తం

చతుశ్శ్లోకీఅథవాసప్తశ్లోకీభాగవతం.

(ద్వితీయస్కంధనవమాధ్యాయస్థం)

శ్లో॥ జ్ఞానంపరమగుహ్యంమేయద్విజ్ఞానసమన్వితం । సరహస్యంతదంగంచగృహాణ గదితంమయా॥ స్కం ౨అ౯ శ్లో ౩౦

గీ॥ నియతిముక్తినొసగు నిజబింబవిషయక
జ్ఞానయుతము నుపనిషత్ప్రసంగ
యుతముగాఁగసాం మొసఁగెదజ్ఞానమ్ముఁ
గొనుమిఁభావపరమగోప్యమిద్ది॥

గీ॥ నియతముక్తికిఁ బ్రాపకంబయినయాత్మ
బింబ విషయ విజ్ఞానబీజయుతముఁ
గొనుముజ్ఞానమునుబహుగోప్యమంగ
యుతమునుపనిషద్వాదసంమతమునిత్తు॥

శ్లో॥ యావానహం యథాభావో యద్రూపగుణకర్మకః ।
తథైవతత్త్వవిజ్ఞానమస్తుతే మదనుగ్రహాత్॥ స్కం ౨ శ్లో ౩౧

క॥ నాతగుపరిమాణముమతి
నాదుస్వభావావతారనానాగుణక
ర్మాదులతత్వజ్ఞానము
నాదయలభియించు నీకునాళీక భవా।

శ్లో॥ అహమేవాసమేవాగ్రే నాన్యద్యత్సదసత్పరం ।
పశ్చాదహంత్వమేతచ్చయోవశిష్యేతసోస్మ్యహం॥ -౩-౯-33.

సీ॥ ఏనొక్కరుండనయు దుస్సృష్టికిం బూర్వము
కాలప్రకృత్యాదికంబులెల్ల
మద్భిన్నమయ్యును మదధీనములుగాన
లీనమైయుండునాలోనపుడు
సృష్టిసంహరమేను నీవును జగతియు
నుందుము ప్రళయంబుకొందువెనుక
మిగిలియుండెను నదితగనేనొకండనే
స్థితికాలమపుడు పరిశిష్టపడయు

గీ॥ నేనుగర్తనుభోక్తను నేనయనెడు
జగతిసాత్విత త్వమెల్ల ననత్యమరయ
బుద్ధిమోహమూలముగాని మూడుకాల
ములను మదధీనమౌ త్వదాదిభువనమెల్ల॥

శ్లో॥ ఋతేర్థం యత్ప్రతీయేత నప్రతీయేతచాత్మని ।
తద్విద్యాదాత్మనోమాయాంయథాభాసోయథాతమః -౨-౯-3౪

ఉ॥ ఎయ్యదిగల్గనాకు నొకయింతప్రయోజనమైనలేదొనా
కెయ్యదిబాధకంబు గలిగింప సమర్థముగాకయుండునో
అయ్యదెరుంగుమయ్య పరమాత్ముడనైన మదీయమాయగా
నొయ్యననిందజాలమననొల్లదు దానిమతెట్టులంటివా॥

గీ॥ నాకుఁ(జ)రిలిం జభూతుండనంగ దనరు
జీవుడును దమంబనగ బ్రసిద్ధిగన్న
మూలప్రకృతియుఁ గలదనునొప్పును సుమయ్యా
అబ్జభవ! మాయయనెడు శబ్దార్థమగుచు ॥

శ్లో॥ యథామహాంతిభూతాని భూతేషూచ్చావచేషుచ ।
ప్రవిష్టాన్యప్రవిష్టాని తథాతేషు నతేష్వహం ॥ ౨ ౯ 3౪

గీ॥ పలువిధంబగు దేహకూటంబులను గలుగు
భూతములనుండియును మహాభూతపంచ
కంబు వెలినుంటలేని విధంబదెట్లొ
యుందునేనును వానిలోనుండకుందు ॥

శ్లో॥ ఏతావదేవ జిజ్ఞాస్యంతత్త్వజిజ్ఞాసునాత్మనః ।
అన్వయవ్యతిరేకాభ్యాంయత్స్యాత్సర్వత్రసర్వదా ॥ ౨.౯.3౫

గీ॥ అన్నియెడలనెల్లప్పుడు ...ష్టమైన
యట్టిమత్స్వరూపమును వస్త్వంతరములఁ
బోల్చితర్కించి తెలియఁగాఁబోలునిదియె
గానను నెరుంగగోరు జిజ్ఞాసులకును ॥

శ్లో॥ ఏతన్మతంసమాతిష్ఠపరమేణసమాధినా ।
భవాన్కల్పవికల్పేషునవిముహ్యతికర్హిచిత్ ॥ ౨.౯-32

గీ॥ మన్మతంబు పరమసమాధితోడ
దీనినీవనుష్ఠించితేనియెపుడు
కమలసంభవ వికల్పవికల్పములను
బొందబోవింతయైనను మోహమొకట ॥

ఇతి చతుశ్శ్లోకీ భాగవతం సమాప్తం

శ్రీరామచంద్రవేదవ్యాసాయనమః

శ్రీగాయత్రీభాగవతం.

శ్లో॥ తఏకదాతుమునయః ప్రాతర్హుత హుతాశనాః। సత్కృతం సూతమాసీనం పప్రచ్ఛురిదమాదృతాః ౧.౫.

గీ॥ తజ్ఞులాశౌనకాదులు దగ్గరకు హా
నొక్కవేళవచ్చిన నొసరంబూను
వలిపిసూతు సుఖాసీను లలితభణితి
నాదరంబున నిట్లని యడిగిరపుడు ॥ ౧

శ్లో॥ సాన్నిధ్యాత్తే మహాయోగిన్ పాతకానిమహాంత్యపి। సద్యో నశ్యంతివై పుంసాం విష్ణోరివసురేతరాః ॥ ౧--౨౦-౧౦

గీ॥ సన్నిధికిమీరు రాగభూజనులకెల్లఁ
దక్షణంబున సమయుపాతకములెంత
పెద్దవైనసురక్కసుల్ విష్ణుదేవు
సమ్ముఖమునబోలె శుకయోగిజనవరేణ్య ॥ ౨

శ్లో॥ వరీయానేషతేప్రశ్నఃకృతోలోకహితంనృప। ఆత్మవిత్సమ్మతఃపుంసాం శ్రోతవ్యాదిషుయఃపరః ॥ ౨-౧-౧

గీ॥ విసఁగఁదగినది పుడమినివిఁచిపోవు
జనులకున్ బరమాత్మగావునసుభూప
ఆత్మవిమలకు సంమతమయ్యనీదు
ప్రశ్నమిదిలోకహితమువరమ్ముసుమ్ము ॥ ౩

శ్లో॥ తాంనాంగస్థ రుద్రాత్మాయ త్స్పష్టమిదమాత్మనః। సన్నిధానస్ప్రవిరతా లేఘనానీకమివానిలః॥ ౨.౧౦-౪౩

గీ॥ తృణములాదిగఁ దననుండిసృష్టమైన
జగతినెల్లను కాలమానన్నగాను
యపుడు యమవహ్నిరుద్రాత్ము(ఁ)డగుచు హరియె
జలదములఁబోలెవాయువుసాగఁదోలు॥ ౪

శ్లో॥ వనేషుపుణ్యోపవనాద్రికుంజేష్వపంకతోయేషుసరిత్సరస్సు
అనంతలింగైస్సమలంకృతేషు చచారతీర్థాయతనేష్వనన్యః
౩౩-౧-౧౭

గీ॥ వరలునెచ్చోటశ్రీహరిప్రతిమలట్టి
వనమహీధ్రనికుంజోపవనములందు
విమలనదులందు సరసుల విమరుఁబొంటి
తీర్థభూములభక్తిమైఁదిరుగుచుండె ॥ ౫

శ్లో॥ రజసాకుంఠమనసఃకామాత్మానోజితేంద్రియాః ।
పితౄన్యజంత్యమదినంగృహేష్వభిరతాశయాః ॥ ౩-౩౩-౧౭

గీ॥ లేబవలు నింద్రియముల నిగ్రహించ లేక
దారపుత్రాది సుఖముల గోరుకొనుచు
విషయలుబ్ధాత్ములై సదాపితృగణములఁ
గొలుచుచుంద్రు రజోగుణకుంఠమతులు। ౬

శ్లో॥ నృత్యంతిస్మ స్త్రియోదేవ్యఆసీత్పరమమంగళం
దేవాబ్రహ్మాదయస్సర్వేఉపతస్థు రభిష్టవైః॥ ౪-౧-౫౫

గీ॥ నర్తనలుచేసిదేవకన్యాగణమ్ము
గానములుసేయపరమమంగళములొలసె
బ్రహ్మమొదలుగ దేవతల్పలసి వచ్చి
ఆదిమునులను స్తుతియించిరప్పుడిట్లు॥

శ్లో॥ యోనారదాదాత్మవిద్యామధిగమ్యపునర్మహీం
భుక్త్వావిభజ్య పుత్రేభ్యఐశ్వరంసమగాత్పదం॥ ౪-౩౧-౩౨

సీ॥ యమివరుఁడు నారదుఁడు తనకాత్మవిద్య
చెప్పఁగైకొని రాజ్యముం జిరమొనర్చి
సకలరాజ్యమ్ము సుతులకుఁ జక్కఁబంచి
యిచ్చి యుత్తమపదవికి నేగె నంత॥

శ్లో॥ భగవానపి భారత తదుపనీతార్హణః
సూక్తవాక్యేన నితరాముదితగుణగణావతార
సువిజయః ప్రియవ్రతమాదిపూరుషః తం సదయ
హాసావలోక ఇతి హోవాచ॥ ౫-౧-౧౦

గీ॥ భరతవంశోత్తముఁడు ప్రియవ్రతుఁడొసంగు
స్వాగతస్తుతివాక్యపూజనములంది
విశ్వవిదితోరుగుణగణవిజయుఁడైన
దాతయిట్లనెనవ్వుచు దయదలిర్ప॥

శ్లో॥ [గాయతి చేదం] కర్తాస్య సర్గాదిషు యోన బధ్యతే
న హన్యతే దేహగతోపి దైహికైః
ద్రష్టుర్నదృగ్యస్య గుణైర్విదూష్యతే
తస్మైనమో సక్తవివిక్తసాక్షిణే ౫-౧౯-౧౨

సీ॥ గోరుపాశైన బంధయుక్తుఁడవుగావు
కర్తవై సృష్టికిని దేహగతుఁడవయ్యుఁ
దనుపు దోషంబులంటవు కనులదృష్టి
వగుచు దృక్పాపమును బొందవగుట సాక్షి॥ ౧౦

శ్లో॥ దేహ్యజ్ఞోజిత షడ్వర్గో నేచ్ఛన్ కర్మాణి కార్యతే
కోశకారఇవాత్మానం కర్మణాచ్ఛాద్య ముహ్యతి॥ ౬-౧-౫౨

సీ॥ దేహి తెలియక యింద్రియాధీనుఁడగుచుఁ
దవిలి కర్మలఁ జేయుఁ దా వివశుఁడగుట

గూఁడు నిర్మించి లోనుండి గూటికొదవు
వృద్ధిహానులఁ దెలియని కృమియుఁబోలె॥ ౧౧

శ్లో॥ వరదోసియమిబ్రహ్మాణ పుత్రమిందర) హాsంవృణే
అమృత్యంమృతపుత్రాహంయేనమేఘూతితౌసుతౌ॥ ౬-౧౮-౩౯

గీ॥ వరదుఁడైతవేని వరమిమ్ము సుతుఁగన
నాదునుతులఁజంపు నయవిదూరు
నింద్రుఁజంపఁగలుగునిద్ధబాహాఢ్యుని
జావులేనివాని నరగనాథ॥ ౧౨

శ్లో॥ సమశ్రీమస్సర్వభూతానాంభగవాన్స్వయం
ఇంద్రస్యార్థేకథందైత్యానవధీద్విషమోయథా॥ ౭-౧-౧

గీ॥ సర్వభూతములకు సముఁడు నెచ్చెలియును
బ్రియుఁడనంతుఁ డాదివిష్ణుదేవుఁ
డమరనాథుకొఱకు నసురులనేటికి
వెదకిచంపువాఁడు విషముఁడట్లు॥ ౧౧

శ్లో॥ ధర్మస్తేగృహమేధీయోవర్ణితఃపావనాశనః
గృహస్థోయేనపదవీమంజసాన్యాసినామియాత్॥ ౭-౧౬-౨౪

గీ॥ ధీరుఁడుగృహమేధిదెవని తగనాచ
రించి మోక్షపదవి కేఁగఁగలఁడొ
అట్టిఘోరపాపహా మగుధర్మముల్
విస్తరించఁబడి మునివరదముఁగను॥ ౧౪

శ్లో॥ మధుకైస్తాలతాలైశ్చతమాలరసనార్జునైః
అరిష్టోదుంబరప్లక్షైః వటైఃకింశుకచందనైః॥ ౮-౨-౧౨

గీ॥ మధుకసాలతాల మందారహింతాల
పనసకింశుకేకు పాటలాత

చందనార్జున వటచంపకజంబీర
బిల్వమాదిగలుగు వృక్షతతులు॥ ౧౫

శ్లో॥ హాహాకారో మహానాసీ ద్రోదస్యోస్సర్వతో దిశం
గృహ్యమాణే సురపతౌ విష్ణునా ప్రభవిష్ణునా॥ ౨-౨౦-౨౮

గీ॥ హాయటంచు నెగసె హాహాయనగ దిశల్
నిండ నార్తరవము నింగినిండ
బలినిదైత్యనాథు వరుణపాశంబులఁ
గమలనాభు నాజ్ఞఁ గట్టిరపుడు॥ ౧౬

శ్లో॥ దృష్ట్వా [illegible] మభూత్ క్షు[illegible]ంబ్రహ్మభూతంగతం క్షితౌ
సభపు [illegible] బలవా [illegible] మూలో భవద్వసు॥ ౯-3-౧౭

గీ॥ దృష్ట [illegible] మెఁ మిబుట్టెను వంశ
మొకటి [illegible] యు [illegible] మొందె సదియు
స్వాలి [illegible] జని [illegible] ంచెన భువకు
[illegible] వెవసువ [illegible]॥ ౧

శ్లో॥ యస్యా [illegible] మకరకుండలచారుక[illegible] భ్రాజత్కపోలసుభగంసు విలాసహాసం
నిత్యో [illegible] నతత్ప్రపుః దృశిభిః పిబంత్యో నార్యోనరాశ్చ ముది తాః కుపితానిమేశ॥ ౯--౨౧--౬౫

గీ॥ యదువ [illegible] మందహాసవిలాసాభ్రి
కుండలాలిసంభగగండశోభి
ముఖము [illegible] బొందరుజనములు
అనిమిషత్వమొందమైతిమనుచు॥ ౧౭

శ్లో॥ యదోశ్చ ధర్మశీలస్య నితరాం మునిసత్తమ
తత్రాంశేనావతీర్ణస్య విష్ణోర్వీర్యాణిశంసనః॥ ౧౦-౧--౨

గీ॥ యదువిధర్మశీలు ననృయమునువింటి
విస్తరముగనందువిష్ణుడవత
రించి విక్రమముల నేమేమిసలిపెనో
చెవులపండువుగనుజెప్పవయ్య ౧౯

శ్లో॥ నహ్యేతస్మిన్కులేజాతాఅధనాఅబహుపజాః
అల్పాయుషోల్పవీర్యాశ్చ బ్రహ్మణ్యాశ్చద్విజేతరే॥ ౧-౧౦౩-౨౭

గీ నల్లనయ్యకులమున జననమునొందు
వారలెల్లబ్రహ్మణ్యుల వార్యవీర్య
వంతులును బహుప్రజలునసంతభాగ్య
యుతుల దీర్ఘాయువులుసుమీయోనరేంద్ర॥ ౨౦

శ్లో॥ ద్రష్టుంవిలజ్జతీయుష్మాన్ ప్రబూర్తితామోఘదర్శనాః
పరిపోష్యతీపుత్రికామాకంస్వత్సంజనయిష్యతి॥ ౧౧-౧-౧౪

గీ॥ పరిణుతి చేతుము జెప్పుడాపన్నసత్వ
యీనరాగోహాపుతార్థ యేమికనునో
లజ్జచేమిమ్ముసముగ జాలదుశుభాంగి
జ్ఞానదృక్కులుమీరలోమానులార॥ ౨౧

శ్లో॥ చతుర్భుజం తంపురుషం దృష్ట్వాసకృతకిల్బిషః
భీతరే పపాత శిరసా పాదయోరసురద్విషః॥ ౧౧-౩౦-౩౮

గీ॥ చారుమూర్తి చతుర్భుజు సకలదనుజ
భంజనునిగృష్ణుజూచియాపాపియంతం
దారిసకంపితహృదయుడై తనదుశిరము
పాదములుసోక హరిమ్రోలబడియెవాడు॥ ౨౨

శ్లో॥ దాంపత్యేభిరుచిర్హేతుః మాయైవవ్యవహారికే
స్త్రీత్వేపుంస్త్వేచాభిరతిః విప్రత్వే సూత్రమేవహి ౧-౨-౨౩

గీ॥ దంపతులపౌత్రులకునగుఁ దలఁప హేతు
వభిరుచియె మాయయే వ్యవహారమునకు
స్త్రీత్వపుంస్త్వములకు మనోజ్ఞత్వమగును
బ్రహ్మసూత్రమ్మె గురుతు విప్రత్వమునకు ॥ ౨౩

శ్లో॥ యశ్చసంశ్రావయేన్నిత్యమ్ యామంక్షణమనన్యధీః
శ్రద్ధావాన్ యశ్చ శృణుయాత్పునాత్యాత్మానమేవచ॥

గీ॥ యామమోలేక క్షణమొ ప్రత్యహముచిత్త
మన్యసక్తంబుఁగానీక సతులభక్తి
నెవఁడు దీని వినిపించు నెవఁడు వినునొ
దనదుమదిఁ బావనముచేసికొనును వాఁడు॥ ౨౪

శ్లో॥ ఇదంభాగవతం కృత్స్నం గాయత్రీబీజసంయుతం
త్రిసంధ్యం యఃపఠేన్నిత్యమ్ కృష్ణసాయుజ్యమాప్నుయాత్

క॥ ఈయది భాగవతము
గాయత్రీబీజవర్ణ కలితము దీనిన్
బాయకఁ దిసంధ్యఁబఠనము
సేయఁగ సాయుజ్యముక్తి చేకురునుదుదిన్॥

ఇతి శ్రీ గాయత్రీ భాగవతమ్ సమాప్తం



శ్రీలక్ష్మీహయగ్రీవాయనమః

అథశ్రీసత్యసంధతీర్థగురురాజసంగృహీత శ్రీమద్భాగవతద్వాదశస్కంధాన్తర్గతద్వాత్రింశచ్ఛ్లోకాః

శ్లో॥ జన్మాద్యస్య యతోऽన్వయాదితరతశ్చార్థేష్వభిజ్ఞః స్వరాట్
తేనే బ్రహ్మ హృదా య ఆదికవయే ముహ్యంతియంసూరయః
తేజోవారిమృదాం యథా వినిమయో యత్ర త్రిసర్గో మృషా
ధామ్నా స్వేనసదానిరస్తకుహకంసత్యంపరంధీమహి॥ ౧.౧-౧

వ్యా॥ యతః = ఎవనివలన, అస్య = ఈప్రపంచముయొక్క, జన్మాదిః = సృష్టిస్థితిసంహారాదులు, అన్వయాత్ = శ్రుతిస్మృతులఅన్వయమును బట్టియు ఇతరతః = తర్కమునుబట్టియు, కలుగుచున్నట్లునిశ్చయింపబడినవో. (ఎవడు) అర్థేషు = ఘటపటాదిసర్వపదార్థములవిషయమై, అభిజ్ఞః = సంపూర్ణజ్ఞానముకలవాఁడో, యః = ఎవఁడు, ఆదికవయే = చతుర్ముఖబ్రహ్మకు, బ్రహ్మ = సాంగవేదమును, హృదా = స్నేహముతో, తేనే = ఉపదేశించెనో, యం = ఎవనిని [ఎవనిఅనుగ్రహముచేక]; సూరయః = బ్రహ్మాదులునుగూడ, ముహ్యంతి = జ్ఞానహీనులున్నూ అన్యథా జ్ఞానముకలవారు నగుదురో, తేజోవారిమృదాం = అగ్ని, ఉదకము మృత్తు వీటియొక్క, వినిమయః = కార్యములు, యథా = (అనేకతయాయోగ్యములు) ఎట్లో, అట్లే, యత్ర = ఏశ్రీహరిఆధారముచేత చేయఁబడుచుండెడు త్రిసర్గః = జీవేశ్వరజడములయొక్కసృష్టి, అమృషా = అసత్యముకాదో అవగాహ్యమైనదో, అట్టి, స్వేన = తనయొక్క, ధామ్నా = జ్ఞానమహిమచే, సదా = యెల్లప్పుడు, నిరస్త = పోఁగొట్టబడిన, కుహకం = మాయకపటములు గలట్టియు, పరం = కళ్యాణగుణపరిపూర్ణుడైన, శ్రీహరిని, ధీమహి = ధ్యానము చేయుచున్నాము

చ॥ జననము రక్ష నాశమును జ్ఞానము మోహము శిక్ష మోక్షబం
ధనములు గల్గుచుంట భువనంబునకెవ్వఁడు మూలకారణం
బనుచుఁ దగన్ శ్రుతిస్మృతిసమన్వయతర్కము లెన్నుచుండు, నె
వ్వనికిఁ జగత్పదార్థచయ భా[illegible]విశేషనము గ[illegible]
ర్థనములు గోచరంబులగుఁ దాఁ దనకెవ్వఁడు రాజుగా వెలుం
గునో, శ్రుతులన్ జతుర్ముఖునకున్ మనసారఁ జెప్పెనెవ్వఁడే
వ్వని పరిపూర్ణశక్తి విభవాంబులఁ దద్దయు నేక రూపముల్
గనుఁగొన భ్రాంతులౌ దురబ్రకాశము నీరము మృత్తు, మూటిలో
వినిమయమొప్ప యున్నటుల త్రిభవము జీవజదేవతాత్మకం
బును గుణసృష్టమే విభుని బోధిగొనన్ మృషగాక సత్యమో
తనమహిమంబుచేత సతతంబును మాయఁ దొలంగఁ జేసెనెవ్వఁడా
తని గుణపూర్ణు శ్రీహరిని ధ్యానము చేసెద నిత్యనిర్మలున్ ॥ ౧

శ్లో॥ ఆపన్న సంసృతిం ఘోరాం యన్నామ వివశో గృణన్
తతస్సద్యో విముచ్యేత యంబిభేతి స్వయంభవః॥ ౧-౧-౧౪

వ్యా॥ భవః = సంసారము, స్వయం = స్వయముగా, యం = ఎవని నామమును గూర్చి, బిభేతి = భయపడి పారిపోవునో, అట్టి, యన్నామ = ఏ శ్రీహరి నామమును, గృణన్ = ఉచ్చరించి, వివశః = పరవశుడగువాడు, ఘోరాం = భయంకరమైన, సంసృతిం = సంసారమును, ఆపన్నః = పొందినవాడైనను, సద్యః = తత్క్షణమే, తతః = ఆసంసారము నుండి, విముచ్యతే = విముక్తుడగును.

గీ॥ ఘోరసంసారవార్ధిలోఁ గూలియుండి
భవభయాపహమైన శ్రీహరునినామ
ముచ్చరించుచుఁ బరవశమొందునరున
కపుడె సంసారబంధంబులడఁగిపోవు॥

శ్లో॥ సవాగ్విసర్గోజనతాఘవిప్లవో
యస్మిన్ప్రతిశ్లోకమబద్ధవత్యపి
నామాన్యనంతస్యయశోంకితానియత్
శృణ్వంతి గాయంతి గృణంతి సాధవః॥ ౧-౫-౧౪

వ్యా॥ ప్రతిశ్లోకం = ప్రతిపద్యమున్ను,అబద్ధవత్యపి = అప శబ్దములతో కూడి యుండినను,యస్మిన్ = ఏగ్రంధమందు,అనంతస్య = దేశకాలాద్యపరిచ్ఛిన్నుడైన శ్రీహరియొక్క,యశోంకితాని = గజరక్షణాదికీర్తులతోలాంఛితమయిన,నామా = నారాయణాది నామములు గలవో (యేగ్రంధము) సాధవః = పరమభాగవతులైన శ్రీశుకాదులు,శృణ్వంతి = వినెదరో,గాయంతి = గానముచేతురో, గృణంతి = ఉచ్చరింతురో,సః = అట్టి,జనతాఘవిప్లవః = జనులయొక్క పాపములనుబోఁగొట్టునది వాగ్విసర్గః = ఉత్తమగ్రంధము. అనగా వాసుదేవమాహాత్మ్యముప్రతిపాదించుగ్రంధమే సద్గ్రంధమనిపించుకొనును

ఉ॥ సాధులుబాడుచున్ వినుచుసంతతమున్ జపియించి మించు నా
మాధవుసద్యశోకలిత మంగళవార్తల బద్ధపద్యసం
బాధితమైననద్దియె సమంజసకావ్యము పాపపుంజపా
థోధిఁదరింపఁజేయఁగల తోడపునావయదేజనాళికిన్॥ 3

శ్లో॥ ఏతన్నిర్విద్యమానానామిచ్ఛతామకుతోభయం
యోగినాం నృప నిర్ణీతం హరేర్నామానుకీర్తనం ౨—౧—౧౧

వ్యా॥ నృప = ఓ యుపరిక్షిన్నరేంద్రా,ఏతత్ = ఈహరినామకీర్తనము [నీకుమాత్రమేకాదు],నిర్విద్యమానానాం = వైరాగ్యభాగ్యవంతులైనట్టియు,అకుతోభయం = మోక్షమును,ఇచ్ఛతాం = కోరుచుండెడు,యోగినాం = యోగులకును, నిర్ణీతం = నిర్ణయింపబడినదిసుమా.

క॥ వైరాగ్యభాగ్యవంతుల
నారూఢంబునకుతోభయంబగుముక్తిన్

గోరెడి యోగులకును నృప
నారాయణనామకీర్తనము విధిసుమ్మా॥ ౪

శ్లో॥ తదశ్మసారం హృదయం బతేదం
యద్గృహ్యమాణై ర్హరినామధేయైః
నవిక్రియేతాథ ముఖేవికారో
నేత్రేజలంగాత్రరుహేషుహర్షః॥ ౨-౩-౨౪

వ్యా॥ యత్ = ఏపురుషునియొక్క, హృదయము, గృహ్యమాణైః = కథారూపముగాగ్రహించబడు, హరినామధేయైః = శ్రీహరినామములచేత, ముఖేవికారః = మోమునఆనందాదివికారమున్ను నేత్రేజలం = ఆనందబాష్పములున్ను, గాత్రరుహేషుహర్షః = రోమములయందు గగుర్పాటున్ను, (కలుగునట్టుగా) నవిక్రియేత = భావవికారమునుబొందదో, తత్ హృదయం = ఆమనస్సు, అశ్మసారంబత = ఇనుపకట్టె వంటిదికదా

మ॥ హరినామస్మరణంబుజేసెడితఱిన్ హర్షాశ్రువుల్ గన్నులన్
దొరగన్ మేనఖిలంబుఝల్లుమనగన్ రోమాంచసంఫుల్లమై
దరహాసాంకుర చంద్రికల్ మొగమునందళ్కొత్తఁ జిత్తంబు దా
గరుగన్నేరని వాని మేనుశవమాగన్ డ్రాయియౌ కట్టెయా॥ ౫

శ్లో॥ యన్నామధేయశ్రవణానుకీర్తనా
ద్యత్ప్రహ్వణా ద్యత్స్మరణా దపిక్వచిత్
శ్వాదోపి సద్యస్సవనాయ కల్పతే
కుతః పునస్తే భగవన్ను దర్శనాత్॥ ౩-౩౪-౬

వ్యా॥ భగవన్ = ఓయిశ్రీహరీ, యన్నామధేయశ్రవణానుకీర్తనాత్ = ఏనీయొక్క నామములను వినుటవలనగాని సంకీర్తనచేయుటవలనగాని, యత్ ప్రహ్వణాత్ = ఏనిన్ను ఆశ్రయించుటవలనకాని, క్వచిత్ = ఒకానొకప్పుడైనను, యత్ స్మరణాత్

ఏనిన్ను స్మరించుటవలనకాని,శ్వాదోపి = కుక్కమాంసమునుతినువాడైనను,సద్యః = వెంటనే,సవనాయ = యజ్ఞముచేయుటకు,కలవతే = సమర్థుడగునో,అట్టి,తే = నీయొక్క,దర్శనాత్ = సందర్శనమువలన,కుతఃపునః = పవిత్రుడగుననివేరేచెప్పవలెనా

శా॥ నీనామావళిఁబాడినన్ వినిన గానీ నిన్ను సేవి చినం
గానీ లేకొకసారినిన్ స్మరణమైనం జేసినన్వాఁడు డే
నీ వాఁడిల నధ్వరంబు సలుపంగా నర్హుఁడౌఁగాదె య
ట్లెనిన్నున్ననుగొన్న వానిసుకృతంబెన్నంగశక్యంబొకో ॥ ౬

శ్లో॥ అహోబత శ్వపచోతో గరీయాన్
యజ్జిహ్వాగ్రే వర్తతే నామ తుభ్యమ్
తేపుస్తపస్తే జుహువుస్సస్నురార్యా
బ్రహ్మానూచు ర్నామగృణంతి యేతే॥ 3-33-7

వ్యా॥ యజ్జిహ్వాగ్రే = ఎవనియొక్కనాలుకపైన,తుభ్యం = నీయొక్క, నామ = నామము,వర్తతే = ఉండునో,అతఃశ్వపచః = కుక్కమాంసమును తినువాడైనను,అతః = (విష్ణుసర్వోత్తమత్వజ్ఞానములేని) సోమయాజికంటె,గరీయాన్ = శ్రేష్ఠుడు అహోబత = విష్ణుభక్తి మహిమయెంతగొప్పది. తే = నీయొక్క,నామ = నామమును,యేగృణంతి = ఎవరుచ్చరింతురో,వారు.తపః = తపస్సును, తేపుః = చేసినవారే,సుస్నాతాః,దేవతలు మొదలగువారినిపూర్చి,జుహువుః = యాగము చేసినవారే, వారిని,బ్రహ్మాన్ = బ్రహ్మజ్ఞానముకలవారిని గా,ఊచుః = చెప్పుదురు.

మ॥ తపముల్ జేసినవాఁడె చాలఁగ సుధాంభస్స్నాతుఁడై యజ్ఞియా
నిపుణుండాతఁడె బ్రహ్మవేత్తయతఁడే నీనామముంజిహ్వపై
యెపుడుండార్చెను వాఁడు వాఁడొకకులహీనుండుగానీమతిన్
శ్వపచుండైనను దుజ్జ్వలంబెఘున్నా వందారుమందారకా॥ ౭

శ్లో॥ అశ్నాత్యనంతః ఖలు తత్వకోవిదైః
శ్రద్ధాహుతం యన్ముఖ ఇజ్యనామభిః
న వై తథా చేతనయా బహిష్కృతే
హుతాశనే పారమహంస్యవర్యగుః॥

వ్యా॥ తత్వకోవిదైః = భగవత్తత్వమును దెలిసిన పురుషులచేత, ఇజ్య = స్తోత్రము చేయుటకు, నామభిః = శ్రీహరినామములచేత, యత్ = యేహవ్యమును, ముఖే = ముఖమందు, శ్రద్ధా హుతం = శ్రద్ధతో హోమము చేయబడునో, [అట్టిహవ్యము ను] పారమహంస్యవర్యగుః = పరమహంసలచే కోరబడతగినవాక్యములుగల, అనంతః = శ్రీహరి, అశ్నాతి = స్వీకరించునో, తథా = అట్లు, చేతనయా బహిష్కృతే = చేతనముకాని (జడమైన), హుతాశనే = అగ్నియందు, న వై ఖలు = స్వీకరించడుకదా.

మ॥ స్తుతియజ్ఞంబుల తత్వకోవిదులు వేల్చు శ్రద్ధ నామంబులా
హుతిగా గన్ముఖవహ్ని దానిగొను నెంతో ప్రీతి మై శ్రీసతీ
పతి గాకట్లు నచేతనాగ్ని జ్వలియింపం జేయు పెన్కట్టెలన్
హుతముం జేయు ఘృతాదికంబు గొనగా నొల్లం డుపేక్షాత్ముడై

శ్లో॥ జేతుః పాదే భగవాంస్తవ శార్ఙ్గధన్వా
దేవః క్షిణోత్యవనతార్తిహరో విపక్షాన్
యన్నామధేయమభిధాయ నిశమ్య చాద్ధా
లోకోంజసా తరతి దుస్తరమంగ మృత్యుమ్॥ ౪-౧౧-౩౦

వ్యా॥ జేతుః పాదే = ఓధృవుడా, తవ = నీయొక్క, విపక్షాన్ = శత్రువులను, శార్ఙ్గధన్వా = ధనుర్ధరుడైనట్టియు, అవనతార్తిహరః = భక్తులయొక్క పీడను హరించెడు, దేవః = క్రీడాదిగుణవిశిష్టుడైన, భగవాన్ = శ్రీహరి, క్షిణోతి = కొట్టివేయును శ్రీహరి యేటువంటివాడనగా; యన్నామధేయం = ఏహరినామమును, అభిధాయ = స్మరించి

నిశమ్యత = వినియును, లోకః = జనులు, దుస్తరం = దాటశక్యముగాని, మృత్యుం = మృత్యుప్రాయమైన ఆపత్తును, అంజసా = వేగముగా, తరతి = దాటుదురో, (శ్రీవారి అన్వయము). ఇట్లు మునులు ధృవునికి ఉపదేశించినారు.

గీ॥ మృత్యుతుల్యంబులాపద లేవనినాము
ములస్మరించిన వినిన లోకులు తరింతు
రట్టిశార్ఙ్గధన్వియశనతారిహారుఁడు
ధ్రువుఁడ నీశతుప్రుల నేమఁదొ ఁగఁజేయు॥

శ్లో॥ నైవంవిధః పురుషకార ఉరుక్రమస్య
పుంసాం తదంఘ్రిరజసాజితషడ్గుణానాం
చిత్రం విదూరవిగతః సకృదాదదీత
యన్నామధేయ మధునా సజహాతిబంధం॥ ౫-౧-3౫

వ్యా॥ తదంఘ్రిరజసా = భగవత్పాదధూళిసేవించుటచేత, జితషడ్గుణానాం = కామాదిషడ్వర్గమును జయించిన, ఉరుక్రమస్య = శ్రీహరియొక్క, పుంసాం = భక్తులకు, ఏవంవిధఃపురుషకారః = ఇటువంటిమాహాత్మ్యము, నచిత్రం = చిత్రముకాదు. (ఏలననగా) విదూరవిగతః = శూద్రాదులకంటెనీచులైనచండాలులైనను, (దోషముచేతబహిష్కృతులైనవారైనను) యన్నామధేయం = ఏ శ్రీహరినామమును, (ఎవఁడు) సకృత్ = ఒకసారియైనను, ఆదదీత = స్మరించునో అట్టివాడు, అధునా = ఆక్షణమే, బంధం = సంసారబంధమును, జహాతి = విడుచును.

చ॥ చరణపరాగసేవ జితషడ్గుణులౌ హరిభక్తులందునీ
చిరుతమహాత్వమెన్న నొకచిత్రముకా దతిదోషదూషితు
ల్నరులొకసారి యావిభునినామముఁగోరిస్మరించిరేని సం
సరణదురంతబంధములఁ జయ్యనఁబాసి సుఖంబుఁ జెందరే॥ ౧౦

శ్లో॥ అథ కథంచిత్ స్ఖలన క్షుత్పతన జృంభణ దురవస్థానాదిషు వివ
శానాం నః శ్రీమచ్చరణారవిందస్మరణాయ జ్వరమరణదశాయా
మపి సకలకశ్మలనిరసనాని తవగుణకృతనామధేయాని వచన
గోచరాణిభవంతు॥ ౫-3-౧౨

వ్యా॥ అథ = అఖిలమాహాత్మ్యసముద్రుఁడవుగానువ,సకలకశ్మలనిరసనాని = సమస్త పాపములనుపోఁగొట్టెడి,తవ = నీయొక్క,గుణకృతనామధేయాని = జ్ఞానానందాదిగుణములు,జగన్రక్షణాదికృత్యములును నారాయణాదినామములును,కథంచిత్ = ఎట్లో స్ఖలన = జారుట,క్షుత్ = తుమ్ముట,పతన = పడుట,జృంభణ = ఆవలించుట,ఈమొదలయిన,దురవస్థానాదిషు = దురవస్థలలోఁబడి,వివశానాం = పరవశులమయిన,నః = మాకు,జ్వరమరణదశాయామపి = జ్వరబాధయందును మరణబాధయందును, శ్రీమచ్చరణారవిందస్మరణాయ = సకలైశ్వర్యయుక్తమయిన నీపాదపద్మస్మరణకొరకు,వచనగోచరాణి = వాక్కునసంకీర్తనచేయఁబడునవిగా,భవంతు = అగుగాక.

సీ॥ తుమ్ముట దగ్గుట తూలుటకూలుటన్
బహుదురవస్థా వివశులమైన
మాకు ఘోరజ్వరమరణాదిబాధలఁ
బొల్పడి సంకటపడెడివేళ
నిరుపమశ్రీలచే నిండిననీపాద
సరసీజయుగళసంస్మరణగలుగ
నానందనిర్మలజ్ఞానాదిగుణముల
నిఖిలరాజరక్షాదికృత్యములను

గీ॥ మాటిమాటికిఁ దెలిపిమామానసాబ్జ
వికసనవిధానసవరశ్మిప్రకరమైన
మహితనారాయణాదినామములమాదు
వాక్కులనునిల్పి కావుమీ పరమపురుష॥ ౧౧

శ్లో॥ అయంహి కృతనిర్వేశో జన్మకోట్యంహసామపి
యద్వ్యాజహార వివశో నామ స్వస్త్యయనం హరేః॥ ౬-౨-౭

వ్యా॥ జన్మకోటి = కోటిజన్మలలో, అంహసామపి, = పాపములు కలిగినవారికైన, అయంహి = ఇదేకదా, కృతనిర్వేశః = పొందబడు సుఖానుభవము, యత్ = ఏదనగా (అజామిళుడు) వివశః = వివశుడై, హరేః = శ్రీహరియొక్క, స్వస్త్యయనమ్ = మంగళప్రదమైన, నామ = నామమును, వ్యాజహార = ఉచ్చరించెనో, అది.

గీ॥ అదియెనూ బొందఁదగిన సుఖానుభవము
కోటిజన్మలఁబాపంబుఁగూడఁబెట్టి
నట్టివారికిని, వివశుఁడై యజామి
ళుఁడు హరిశుభదనామంబు నుడువఁగలిగె॥ ౧౨

శ్లో॥ స్తేనస్సురాపో మిత్రధ్రుక్ బ్రహ్మహా గురుతల్పగః
స్త్రీరాజపితృగోహంతా యేచ పాతకినోపరే
సర్వేషామప్యఘవతా మిదమేవ సునిష్కృతం
నామవ్యాహరణం విష్ణో ర్యతస్తద్విషయామతిః ౬-౨-౯-౧౦

వ్యా॥ స్తేనః = సువర్ణమును దొంగిలించినవాడును, సురాపః = సురాపానము చేసినవాడును, మిత్రధ్రుక్ = మిత్రద్రోహము చేసినవాడును, స్త్రీ = స్త్రీని, రాజ = రాజును, పితృ = తండ్రిని గో = గోవును, హంతా = చంపినవాడును, పరే = ఇతరపాపములను చేసిన, పాతకినః = పాపాత్ములు యేచ = యెవరుకలరో అటువంటి, అఘవతాం = పాపాత్ములైన, సర్వేషామపి = అందరికిని, ఇదమేవ = ఇదియే, సునిష్కృతం = ప్రాయశ్చిత్తము (ఏదనగా) విష్ణోః = విష్ణుమూర్తి యొక్క, నామ = నామమును, వ్యాహరణం = ఉచ్చరించుటయే, యతః = అందువలన, మతిః = మనస్సు, తద్విషయా = శ్రీహరియందు లగ్నమయియుండును.

సీ॥ కాంచనచోరుండు కామినీహంతయు
బ్రహ్మఘ్నుఁడును సురాపానరతుఁడు
గోహంత పితృహంత గురుతల్పగుఁడు హిత
ద్రోహి భూపాలకద్రోహిజనుఁడు
మఱియు నెన్నేనియు మహిఁ గలపాపముల్
జేసిన పాతకాగ్రేసరులకు
నందరకొకటె ప్రాయశ్చిత్తము మఱొండు
లేదు దీనికి మించి లేదులేదు॥

గీ॥ నిత్యకల్యాణగుణగణ నిలయుఁడైన
హరిపరాత్పరునామసంస్మరణ మొకటె
యవలవారలమనము లాహరిపదాబ్జ
యుగళలగ్నంబులైబాఱుకుండు నెపుడు॥ ౧౩

శ్లో॥ ననిష్కృతైరుదితైర్బ్రహ్మవాదిభి
స్తథావిశుధ్యత్యఘవాన్ వ్రతాదిభిః
యథాహరేర్నామపదైరుదాహృతై
స్తదుత్తమశ్లోకగుణోపలంభకం॥ ౬-౨-౧౧

వ్యా॥ తదుత్తమశ్లోకగుణోపలంభకం = శ్రీహరియొక్క అనంతాదిగుణములను యథార్థముగా జీవులకు కలుగజేయునట్టియు, బ్రహ్మవాదిభిః = వేదవాదులచేత, ఉదాహృతైః = ఉదాహరింపబడిన, పదైః = పదములతో గూడినదియు, హరేర్నామ = శ్రీహరియొక్క నామము, యథా = ఏవిధముగా పవిత్రముచేయునో, తథా = అట్లు, ఉదితైః = శాస్త్రోక్తమైన, నిష్కృతైః = ప్రాయశ్చిత్తములచేత, వ్రతాదిభిః = వ్రతములు మొదలైనవానిచేతను, అఘవాన్ = పాపాత్ముడు, నవిశుధ్యతి = పవిత్రుడుకాజాలడు

చ ॥ తగునటులెల్లజీవులకుఁదద్గుణజాలముబోధమానటుల్
నిగమవిదైకబద్ధపదనిష్ఠితముల్ హరినామముల్ భువిఁ
దగనఘశోషణంబునుబొనర్చువిధంబునశాస్త్రచోదితం
బగు వ్రతనిష్కృతి ప్రితతులన్నియుఁగూడినజేయనోపునే॥ ౧౪

శ్లో॥ సాంకేత్యంపారిహాస్యంవాస్తోభం హేళనమేవ వా
వైకుంఠనామగ్రహణం విశేషాఘహరం విదుః॥ ౬-౨-౧౪

వ్యా॥ సాంకేత్యం = కుమాళ్లు మొదలైనవారి పేరు పెట్టుకొనిగాని, పారిహాస్యం = మీరునారాయణమూర్తిఅని పరిహాసము చేయుచుగాని, స్తోభం = నీవు శ్రీమహావిష్ణువు కాబోలును, అని,కోపముపుట్టు మాటలచేగాని, హేళనమేవహి = మధుపులుఅనగా తేనెటీగలు వానినిచంపుట చేత మధుసూదనుడవని హేళనము చేయుచుగాని, వైకుంఠ నామగ్రహణం = శ్రీహరియొక్క నామమును ఉచ్చరించుట,అశేష = సమస్తమైన, అఘ = పాపములను,హరం = పోగొట్టునని,విదుః = సజ్జనులు తెలిసికొందురు.

సీ॥ రామ కృష్ణాయని ప్రేమమై సుతులకుఁ
బేరిడివారల బిలుచుకొనిన
కేవలమును మీరు కేశవనామ్ములే
యని బావమరదుల హాస్యమాడఁ
దామోదరుఁడ వీవు దర్పంబులేలని
దీపించు గోపాన దిట్టినేని
మొలగజ్జెఁ బద్మనాభుఁడనంగ సార్థకం
బెనయించె ననుచు హేళనమొనర్ప॥

గీ॥ నరయ సాంకేత్యమో పారిహాస్య మొక్కొ
కినుకనో లేక హేళనము కొరకొ
పాపి వైకుంఠనామముల్పలుకునపుడె
కోటిభవముల పాపముల్గాలిపోవు॥ ౧౫

శ్లో॥ అజ్ఞానాదథవాజ్ఞానాదుత్తమశ్లోకనామయత్
సంకీర్తితమఘం పుంసో దహత్యేధో యథానలః॥ ౬-౨-౧౦

వ్యా॥ అజ్ఞానాత్ = విశేషజ్ఞానములేకగాని, అథవాజ్ఞానాత్ = జ్ఞానపూర్వకముగాగాని, ఉత్తమశ్లోకనామ = శ్రీహరినామమును, యత్ సంకీర్తితం = ఏసంకీర్తనము చేయుటకలదో, అట్టిసంకీర్తనము. పుంసః = పురుషునియొక్క, అఘం = పాపమును, అనలః = అగ్ని, ఏధఃయథా = కఱ్ఱలనుదహించునట్లు, దహతి = దహించును.

గీ॥ తెలిసి చేయనొండె తెలియకచేసిన
కృష్ణు దివ్యనామకీర్తనంబు
నరుల దురితరాశి చురచుర దహియించు
గట్టియలను వహ్నిగాల్చునట్లు॥ ౧౬

శ్లో॥ క్వచాహం కితవః పాపో బ్రహ్మఘ్నో నిరపత్రపః
క్వచ నారాయణేత్యేతద్భగవన్నామ మంగళమ్॥ ౬-౨-32

వ్యా॥ కితవః = మోసగాడును, పాపః = పాపాత్ముడును, బ్రహ్మఘ్నః = బ్రహ్మణ్యమును వదలివేసినవాడును, నిరపత్రపః = సిగ్గులేని వాడును, అయిన, అహం = నేను, క్వచ = ఎక్కడ, నారాయణేత్యేతత్ = నారాయణ అనుయీ, మంగళం, = మంగళప్రదమయిన, భగవన్నామ = భగవంతునినామము, క్వచ = ఎక్కడ.

క॥ దురితాత్ముఁడ వంచకుఁడను
నిరపత్రపుఁడం గలధరణీసురవిభులన్
నిరసించిన నేనెక్కడ
హరి మంగళదివ్యనామ మబ్బుట లేదక్॥ ౧౭

శ్లో॥ ఏవం సవిప్లావితసర్వధర్మా
దాస్యాః పతిః పతితో గర్హ్యకర్మా
నిపాత్యమానో నిరయే హతవ్రత
స్సద్యో ముక్తో భగవన్నామ గృహ్ణన్॥ ౬-౨-౪౫

వ్యా॥ ఏవం = ఇట్లు, విప్లావిత = నష్టములయిన, సర్వధర్మః = సకలధర్మములు కలిగిన టువంటియు, హతవ్రతః = కొట్టబడినవ్రతములుకలిగినటువంటియు, పతితః = పతితుఁ డయినటువంటియు, గర్హ్యకర్మా = నిందితకర్మకలిగినటువంటియు, దాస్యాఃపతిః = దాసీభర్తయయిన, సః = అజామిళుడు, నిరయే = నరకమందు, నిపాత్యమానః = పడుచున్నవాఁడైనను, భగవన్నామ = శ్రీహరినామమును, గృహ్ణన్ = ఉచ్చరించినవాఁడై సద్యః = తత్క్షణమందే, ముక్తః = ముక్తుఁడయ్యెను.

చ॥ పతితుఁడు నింద్యకర్ముఁడును భ్రష్టసమస్తసుధర్ముఁడున్ హత
వ్రతుఁడును నీచభామినికిభర్తయునైనయజామిళుండధః
పతితుఁడునౌచు శ్రీవరుని పావననామముసంస్మరించి శ్రీ
పతిసదనంబుఁజేరె భవబంధవిముక్తుఁడునై క్షణంబులో॥ ౧౮

శ్లో॥ నాతఃపరం కర్మనిబంధకృన్తనం
ముముక్షతాం తీర్థపదానుకీర్తనాత్
నయత్పునః కర్మసు సజ్జతే మనో
రజస్తమోభ్యాం కలిలంతతోఽన్యథా॥ ౬-౨-౪౬

వ్యా॥ ముముక్షుతాం = మోక్షమందుయిచ్ఛగలవారికి, కర్మనిబంధకృంతనం = కర్మబంధమునుపోగొట్టునది, తీర్థపదానుకీర్తనాత్ = శ్రీహరిసంకీర్తనముచేయుటకంటె, అతఃపరం = మరియొకటి, న = లేదు పునః = ఇంక కాదు, రజస్తమోభ్యాం = రజస్తమోగుణములచేతను, కలిలం = కలుషమయిన, యత్ = యేమనస్సుకలదో (అట్టిమనస్సు) కర్మలయందు, నసజ్జతే = లగ్నముకాదు; అన్యథా = శ్రీహరి సంకీర్తనము చేయుటవినాగా నచ = ఇట్టిఫలితముకలుగబడదు.

మ॥ చిరకాలార్జితకర్మపాశతతికాచ్ఛేదంబుఁజేయన్ మనం
బు రజస్తామసవాసనోల్బణరసం మోహాంధతామిస్రని
ర్ఝరవేగోద్ధతిఁగర్మనిష్ఠకుఁబునస్సజ్యంబు గాదామికిన్
హరిసంకీర్తనమే ముముక్షువులకస్యంబుల్ప్రయాసాంతముల్ గన్

శ్లో॥ నవై సనరకం గచ్ఛేన్నేక్షితో యమకింకరైః
యద్యప్యమంగళో మర్త్యో విష్ణులోకే మహీయతే॥
మ్రియమాణో హరేర్నామ గృణన్ పుత్రోపచారితమ్
అజామిళోఽప్యగాద్ధామ కిముత శ్రద్ధయా గృణన్॥ ౬-౨-౪౮-౪౯

వ్యా॥ సఅజామిళః = ఆ అజామిళుడు, యమకింకరైః = యమకింకరులచేత, ఈక్షితః = చూడఁబడినవాడైనను, నరకం = నరకమునకు నగచ్ఛేత్ = పోలేదు, అమంగళమర్త్యో యద్యపి = అయోగ్యపురుషుడైనను, విష్ణులోకే = విష్ణులోకమునందు, మహీయతే = గొప్పస్థానమందున్నాడు; మ్రియమాణః = చచ్చుచు, పుత్రోపచారితః = కుమారుని పిల్చుచు, హరేర్నామ = శ్రీహరినామమును, గృణన్ = ఉచ్చరించినవాడై, ధామ = వైకుంఠమును, అగాత్ = వెళ్లెను; శ్రద్ధయా = శ్రద్ధతో, గృణన్ = ఉచ్చరించిన యెడల, కిముత = ఏమిచెప్పవలెను.

చ॥ సతుధికపాపవర్తనుఁడ జామిళుఁడర్కతనూజ కింకరుల్
తమపురికీడ్వఁగాఁ జనక దారసుతాదుల తెన్ను బోని ని
ర్మములకుఁగూడ దూరమగు మాధవలోకనివాసుఁ డయ్యెఁదా
నిముసములోన శ్రీశపదనీరజపీఠసమీపవర్తియై॥ ౨౦

గీ॥ చావఁగానుండి సుతుఁగడసారిచాచు
నిచ్చఁబిల్చుచు హరినామముచ్చరించు
నంతమాత్రిన, శ్రీధనత్యంతభక్తి
భజనజేసిన ఫలము జెప్పంగవశమె॥ ౨౧

శ్లో॥ ఏతావతాలమఘనిర్హరణాయ పుంసాం
సంకీర్తనం భగవతో గుణకర్మనామ్నాం
విక్రుశ్య పుత్రమఘవాన్యదజామిళోపి
నారాయణేతి మ్రియమాణ ఇయాయ ముక్తిమ్॥ ౬-౩-౨౪

వ్యా॥ పుంసాం = పురుషులకు,అఘనిర్హరణాయ = పాపముపరిహారమగుటకు, భగవతః = శ్రీహరియొక్క,గుణ = గుణములయొక్కయు,కర్మ = కర్మలయొక్కయు, నామ్నాం = నామములయొక్కయు,సంకీర్తనం = ఏసంకీర్తనముకలదో,ఏతావతా = అట్టిసంకీర్తనముచేతనే,అలం = చాలును,(వేరేసాధనాంతరమక్కరలేదనుట, ఏమనగా,అఘవాన్ - పాపాత్ముడయిన,అజామిళోపి,అజామిళుడున్ను,మ్రియమాణః = చనిపోవుచున్నవాడై,పుత్రం = తనకుమారుని నారాయణేతి = నారాయణఅని, విక్రుశ్య = పిలిచి,ముక్తిం = మోక్షమును,ఇయాయ = పొందెను.

మ॥ హరినాదాగుణనామకీర్తనమె మర్త్యశ్రేణికింజాలు మే
దురపాపాటవిఁ గాల్ప, ఘోరదురితాత్ముండౌ నజామీళుఁడ

బ్బరవు నోర్మికుముఁ జూరఁగాఁ గొనఁడో కో పుత్రుఁ గను బేర్మిమెఱె
స్మరణాతిరేకంగ నగోరి పేరఁ బిలువన్నారాయణా యంచుకుర్॥ ౨౨

శ్లో॥ నహిభగవన్నఘటితమిదంత్వద్దర్శనాన్నృణామఖిలపాపక్షయః
యన్నామసకృచ్ఛ్రవణాత్పుల్కసోపివిముచ్యతేసంసారాత్॥

వ్యా॥ త్వద్దర్శనాత్ = మీసందర్శనమువలన, నృణాం = నరులకు, అఖిలపాపక్షయః = సమస్తపాపములునునశించుననెడు, ఇదం = ఈఅంశము, అఘటితం నహి = అశక్యముకాదు, (ఏమనగా, భగవన్ = ఓస్వామీ, యన్నామ = యేమీనామమును, సకృత్, = ఒకానొకప్పుడును, శ్రవణాత్ = వినుటవలన, పుల్కసోపి = చండాలుడయిన నుసంసారాత్ = సంసారమునుండి, ముచ్యతే = విడువబడుచున్నాడో. ౬-౧౬-౪౪

చ॥ వడినొకనాఁడు నీపతితపావననామము శ్రోత్రవీధిఁ దా
బడినను బుల్కసుండయిన బాయును సంసరణోగ్రబంధముల్
తడయక నింక నో వరద తావకమంగళదివ్యరూపమీ
జడమగు కన్నులం గనగఁ జాలుటలబ్రమె పాపశాంతికిన్॥ ౨౩

శ్లో॥ యథా గ్రహగ్రస్త ఇవక్వచిద్ధస
త్యాక్రందతే ధ్యాయతి వందతే జనః
ముహుశ్శ్వసన్వక్తి హరే జగత్పతే
నారాయణేత్యాత్మగతిర్గతత్రపః॥ ౭-౭-౩౪
తథాపుమాన్ముక్తసమస్తబంధన
స్తద్భావభావానుకృతాశయాకృతిః
నిర్దగ్ధబీజానుశయోమహీయసా
భక్తిప్రయోగేణ సమేత్యధోక్షజమ్॥ ౭-౭-౩౫

వ్యా॥ ఆత్మగతిః = ఆత్మజ్ఞానముకల, జనః = జనుడు, గతత్రపః = లజ్జవిడిచి, హరే, జగత్పతే, నారాయణ, ఇతి = అని, ముహుర్ముహుః = మాటిమాటికి, వక్తి = పలుకునో, గ్రహగ్రస్తఇవ = పిశాచముపట్టినవానివలెనే, క్వచిత్ = ఒక్కొక్కప్పుడు, హసతి = నవ్వునో, ఆక్రందతి = రోదనముచేయునో, వందతి = నమస్కరించునో, ధ్యాయతి = ధ్యానము చేయునో, తదా = అప్పుడు, పురుషః = ఆపురుషుడు, ముక్తసమస్తబంధనః = సకలబంధములచేఁగొట్టుకొనినవాఁడై తద్భావ = తనస్వరూపానుసారమైన, భావ = భక్తిచేత, అనుకృత = అనుకూలముగా ప్రకటింపబడిన, ఆశయాకృతిః = అంతఃకరణముయొక్క ఆకారముకలవాఁడై, నిర్దగ్ధ = నాశమయిన, బీజ = కర్మబీజము, అనుశయః = సంసారమునుగలవాఁడై మహీయసా = గొప్పదయిన, భక్తిప్రయోగేణ = భక్తియోగము చేత, అధోక్షజం = శ్రీహరిని, సమేతి = పొందును.

సీ॥ మదిబిడియమువిడి మాటిమాటికి హరీ
నారాయణా జగన్నాథ యనుచుఁ
గనుభక్తిఁబాడుచుఁ గ్రహనిబద్ధుఁడువోలె
నవ్వుచు నేడ్చుచు నతులనిడుచు
ధ్యాననిమగ్నుఁడై యందందనిలచుచు
నిట్లాత్మవేత్తతానెప్పుడుండు
నప్పుడే బంధంబులన్నియు విడిఁబడఁ
దనస్వభావమునకుఁదగినయట్లు

గీ॥ భజనసత్తనగానాది బహువిధముల
భక్తి వెల్లువమై పారఁబాఱ్కినంపు
కర్మబీజమ్ముతో భవకాననమ్ముఁ
గాల్చి కడఁతేరి తానధోక్షజునిజేరు॥ ౪౮

శ్లో॥ యజ్ఞేశ యజ్ఞపురుషాచ్యుతతీర్థపాద
తీర్థశ్రవశ్శ్రవణమంగళనామధేయ
ఆపన్నలోక వృజినోపశమోదయాద్య
శంనఃకృధీశభగవన్నవసన్ననాథ॥ ౮-౧౬-౮

వ్యా॥ యజ్ఞమునకు నియామకుడా,ఎవరినుద్దేశించి యజ్ఞము చేయవలయునో అటువంటి ముఖ్యపురుషుడా,నాశరహితుడా,సమస్త పుణ్యతీర్థములును తన పాదమందు గలవాడా,శాస్త్రములను వినుటకు సాధనమయిన శ్రోత్రములకు మంగళప్రదమైన నామధేయములుకలవాడా,ఆపదలను పొందెడు జనులయొక్క పాపములను పరిహారముచేయుటకొరకు అవతారము నెత్తువాడా,దీనజనరక్షకా,ఇప్పుడు,మాకు సుఖమునొసగుమా.

ఉ॥ సన్నుతిఁజేతు మాకు సుఖసంపదలియ్యవె దీనరక్షకా
జన్నపుసామి యజ్ఞపురుషా ధృతతీర్థపదాబ్జయుగ్మయా
పన్నజనాఘసంచయముఁబాపఁగఁబుట్టిన మానవాకృతీ
వెన్నుఁడ యచ్యుతా భువనవిశ్రుతమంగళనామ శ్రీహరీ॥ ౨౫

శృణ్వన్ గృణన్ సంస్మరయంశ్చ చింతయ
న్నామాని రూపాణి చమంగళాని తే
క్రియాసు యస్త్వచ్చరణారవిందయో
రావిష్టచిత్తో నభవాయ కల్పతే॥ ౧౦-౩-౮

వ్యా॥ శ్రీహరికి నామరూపాదులు కలవు కనుక,వారివారివలన జరిగించబడు క్రియలకు శ్రీహరి ప్రేరకుడని పూజ్యుడని అనుసంధానముతో హరియొక్క నామములను జ్ఞానపూర్వకముగా స్మరించుచు, వినుచు, కీర్తనము చేయుచు, ఆయన అప్రాకృత దివ్య మంగళ రూపములను ధ్యానము చేయుచు,యేపురుషుడుండునో అట్టి పురుషుడు, శ్రీహరియొక్క పాదారవిందమందుంచబడిన చిత్తముకలవాడై, సంసార[illegible] సంబంధ

శ్రీమద్భాగవతసారము.

శా॥ నీనామావళిఁ బాడుచున్ నినుచెడన్ జింతించుచున్ దావకా
మానాపారకృతమంగళాకృతుల నత్యుత్కంఠఁ దర్శింపఁగా
ధీనంబుల్ క్రియలంచు గర్మముల హృత్ప్రీతిన్ భవత్పాదసం
ధ్యానంబేర్పడఁ జేయువాఁడు మరలన్ సంసారికాఁబోవునా॥ ౨౯

శ్లో॥ యన్నామ గృహ్ణన్నఖిలాన్ శ్రోతౄనాత్మానమేవ చ
సద్యః పునాతి కిం భూయః తస్య స్పృష్టః పదా హి తే॥

తా॥ ఏ శ్రీహరి నామమును సంకీర్తనము చేయు పురుషుడు తనను, అట్టి సంకీర్తనము [illegible] వినువారందరిని, తక్షణమందే పవిత్రము చేయునో, అట్టి శ్రీహరియొక్క పాదములను స్పర్శించిన మీకు ఎంతపుణ్యవిశేషము కలదని చెప్పవలెను.

చ॥ దురితచయమ్ము లెల్లఁ దనతోడ శ్రోతలకున్ క్షణంబులో
పరిహృతిఁ జేయుమానవుఁడు పాడుచు నెవ్వని దివ్యనామము [illegible]
హరిని స్పృశించు భాగ్యచయమబ్బిన మీసుకృతాతిరేకము [illegible]
తరమె గణింప నిలనిధాతకునైన ధరాతలంబులో॥

శ్లో॥ శృణ్వన్ సుభద్రాణి రథాంగపాణేః జన్మాని కర్మాణి చ యాని లోకే
గీతాని నామాని తదర్థకాని గాయన్ విలజ్జో విచరేదసంగః॥

తా॥ శ్రీహరియొక్క మంగళప్రదమయిన అవతారములు, క్రియలు, కీర్తనములు, వాని అర్థములను, ఏవి లోకప్రసిద్ధములో వానిని వినుచు, నిర్లజ్జముగ నుచ్చరించుచు దేనియందును ఆసక్తి లేక విరక్తుడై సంచరించవలెను. ౧౧-౨-౩౯

మ॥ భువిలోనెయ్యవి సుప్రసిద్ధములగు నంభోజాక్షు భద్రంబులౌ
నవతారంబులు విక్రమంబులు చరిత్రాలాపము ల్గీతము
[illegible] నెల్లెడ మదిన్ గాంచుచున్ బాడుచున్

10548